
సెక్స్ జీవితంలో అవసరమైందే. దాన్ని పరిశుభ్రంగా వుంచడానికే వివాహం ఏర్పడింది. ఒక్కొక్కరి విషయంలో వివాహం ఫలవంతం కాకపోవచ్చు, అయితే జీవితమంటే ఆ చిన్న భాగమేనా?

# లోకం అంచున ఇద్దరు

వేములపల్లి మోహనరావు
పి. వి. కృష్ణారావు

గోడ గడియారం రెండుసార్లు గుండె బాదుకుంది.

నీరసంగా లేచి లాబ్ తలుపు మెల్లగా తోశాను. డాక్టర్ రావ్ మామూలుగానే ఏదో పరిశోధనలో నిమగ్నమై వున్నారు. మొహంమీద స్వేద బిందువులు మెరుస్తున్నాయి. దగ్గరగా వెళ్ళి "భోజనానికిరండి" అన్నాను సాధ్యమైనంత మెల్లగా. ఎవరైనాసరే గట్టిగా మాట్లాడటం ఆయన కిష్టం వుండదు. ఆయన తలకూడా తిప్పలేదు.



"నేను తర్వాతతింటాను. నువ్వు భోం చేసెయ్". అవి మాటలు కావు, శాసనాలు. వాటిని ధిక్కరించే అధికారం, కాదనే చొరవా ఆయన నాకు ఈ పెళ్ళయిన తొమ్మిదేళ్ళలోనూ కొంచెంకూడా ఇవ్వలేదు.

మరికాసేపు అక్కడే తటపటాయిస్తూ నిలబడ్డాను. నావైపు చూశారు ఓ నిమిషం ఆగి. ఆయన మాటలకన్నా చూపులు మహా శక్తివంతమైనవి. తలవంచుకొని బయటకు వచ్చేశాను.

కిచెన్ గుమ్మానికానుకొని నాయర్ కునికిపాట్లు పడుతున్నాడు. నన్ను చూడ

గానే లేచి డైనింగ్ టేబుల్ దగ్గరకు వచ్చి అన్నిటిమీదా మూతలు తీసి వెనక్కు వెళ్ళి చేతులు కట్టుకొని నిలబడ్డాడు నేను టీవి తానికి బానిసను. వాడు నాకు బానిస

"కట్‌లెట్లు బాగా కుదిరాయా అమ్మ గారూ" అన్నాడు వాడు ఆసక్తిగా

"ఊఁ" అన్నాను పరధ్యానంగా. ప్రశ్నార్థకంగా. వాడడిగింది నాకు అర్థమైనా. నాకు రుచులు తెలియటం మానేసి చాలా కాలమైందని వాడికి తెలియదు. ఏమనుకున్నాడో మళ్ళీ మాట్లాడలేదు.

వీడికి నామీద ఉన్న ప్రేమలో ఎన్నో వంతైనా కట్టుకున్నవాడికి ఉంటే నాకా ఆలోచన అంత అసందర్భంగా వచ్చి ఉండకపోయేదేమో. "వీడితో లేచిపోతే అనే ఆలోచన. కనీసం ఏం తింటున్నానో అసలు తింటున్నానో. ఉంటున్నానో కనుక్కునే దిక్కైనా ఉంటుంది అనే ఆలోచన ఆలోచనలకూ. ఆచరణలకూ మధ్య ఎంత వైరుధ్యం! ఎంత అగాధం! ఎపుడూ. ఎవరూ దాటలేరేమో!

వాష్‌బేసిన్ దగ్గర చెయ్యి కడుక్కోగానే నాప్‌కిన్ అందించి పక్కకు తప్పుకున్నాడు వాడు. బెడ్ రూంలోకి వచ్చాను. నుడత నలగని దుప్పట్లు తమ ఉపయోగమేమిటో తెలియక వెలవెలబోతున్నాయి ఫ్లవర్ వాజ్‌లో పువ్వులకూడా నిరాశే అద్దం ముందు నిలబడితే ప్రతిబింబం నిలదీసి అడుగుతుంది నీ బ్రతుక్కి అర్థం ఏమిటని? ఇరవై ఆరేళ్ళ వయసు శపిసుంది ఇంకా ఎన్నేళ్ళు ఈ ఒంటరితనమని? కోరికలు రగిలి రగిలి మండి మసైపోయి. ఆశలు ఆవిరైపోయి తమ శిథిలాల్ని మాత్రమే మిగిల్చాయి.

ఏమని సంజాయిషీ ఇచ్చుకోను వీటన్నిటికీ?

పరిష్కారం చూపలేని పనికిరాని నవల నొకదాన్ని మళ్ళీ చేతిలోకి తీసుకున్నాను. ఆ అవసరాన్ని అసహ్యించుకుంటూ. ఎప్పుడు నిద్ర పట్టిందో తెలియదు. లేచేప్పటికి ఐదున్నర కావస్తోంది నిలువెత్తు అద్దంలోని అందం ఒళ్ళు విరుచుకొని ముద్దుగా ఆవలించింది. అంత శృంగార భంగిమను ఎవరు చూసి ఆనందించాలని? చెదరని ముంగురులను అనవసరంగా సవరించుకొని నిట్టూరుస్తూ పక్కకు కదిలింది.

నిట్టూర్పులు.... ఊపిరికన్నా తరచుగా విడువవలసిన అవసరం తృప్తి కుబుసాలు.

పోర్టికోలోకి వచ్చాను. నల్లటి చిన్న ఫియాట్ కారు నిగనిగలాడుతూ పలకరించింది. దానికీ, నాకూ ఉన్న సంబంధం




అవినాభావం నాతోపాటే ఈ ఇంట్లోకి అడుగు పెట్టింది. డాక్టర్ రావుగారికి మేమిద్దరం ఎంతో ఇష్టం ఆ నలుపు రంగు నా జీవితంలో విషాదానికి ప్రతిరూపం. తొమ్మిదేళ్ళయినా దాని చెక్కు చెదరని రంగు మెరుపు నా వయసుకు సంకేతం డాక్టరుగారికి దాంతోగానీ. నాతో గానీ యెప్పుడోగానీ అవసరం యేర్పడదు. నాకన్నా అదే ఓ పాలు యెక్కువ అదృష్టవంతురాలు అప్పుడప్పుడూ ఆయనదాన్ని తుడుస్తారు.

మెట్లుదిగి దాన్ని ఆనుకొని నిలబడ్డాను. మృత్యువు చూపించే సానుభూతిలాంటి చల్లని స్పర్శ. పోర్టికోలో అదీ....ఇంట్లో నేనూ కదలికలేని జీవితాలు. గమ్యాల సంగతి దేవుడెరుగు.

చిన్న పిల్లల్లా గాలితో ఆడుకుంటూ కేరింతలుకొట్టే పూలమొక్కలు పరిశోధనకు తప్ప ప్రణయానికి పుపయోగపడని నిర్గంధ కుసుమాలు పరాగ సంపర్కంలో పలగీకరణలో శాస్త్ర సత్యాలు తప్ప సృష్టి రహస్యాలు గోచరించవు ఆయనకి ఇంటి చుట్టూ నిశ్శబ్దం. ఏకాంతం మైళ్ళకొద్దీ అల్లుకొని ఆ యింటిని ప్రపంచం అవతలకు విసిరేసి,

కాలం ఎందుకింత పగబట్టింది నామీద. ముందుకు కదలకుండా మొండికెత్తి? ప్రకృతిని చీకటి కౌగలించుకున్నాక ఇంట్లోకి నడిచాను. పట్టపగల్లా వెలిగిపోతున్న ఆ ఇంట్లో ఎంత చీకటి?

ఈజీ చైర్లో కూర్చున్న డాకర్ నన్ను చూసి కళ్ళు తెరచి చిన్నగా నవ్వారు. జస్టేఫార్మాలిటీ. జవాబును ఆశించని నవ్వు నిన్ను గుర్తించానులే. నీ ఉనికి నాకు పెద్ద ఇంపార్టెంట్ ఏం కాదు అని తెలియజేసే అభిలషణీయంకాని చిరునవ్వు. ప్రయోజనం. ఆనందం కలిగించని పరిహాసం. మౌనంగా బెడ్‌రూంలోకి నడిచాను.

తొమ్మిదిన్నరకు ఆహ్వానం. "భోం చేద్దాం రా" వంటవాడి దగ్గర్నుంచి కాదు.

## ఋణం

వ్యాపారాభివృద్ధికోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం. వ్యాపారం షాపులు. భూములు. థియేటర్లు. లిమిటెడ్ కంపెనీలు. పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆ పైన ఋణం లభించును.

వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోను : 395126

SUPREME CORPORATION (BANKERS

F-15 "EVEREST' 7th Floor. Near Famous cine laboratory. Tradeo Road BOMBAY-400 034

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో

"Institute of B.A/B.Com Entrance. CORRESPONDENCE AND ORAL COURSES"

. Those who are completed 20 years without minimum qualifications are eligible for the course.

Contact in person/post.

C/o ARUNA TYPE INSTITUTE,
Door No 30-6-1,
Near Premasamajam, Dabagardens,
VISAKHAPATNAM—4,

Prospectous by M. O / D. D. Rs. 3-50, in person Rs. 3/-.

మన్నికకు ప్రసిద్ధిచెందినవి.

అశోకాపెన్స్ & బాల్‌పెన్నులు

REGD. No 143640

అశోకా పాళీలు
లాంగ్ లైఫ్ పాయింట్లతో
తయారుచేయబడుచున్నవి.

అశోకాపెన్‌వర్క్సు, తెనాలి. (ఆంధ్ర)

తెల్ల వెంట్రుకలు

హెయిర్‌డై ద్వారాకాదు. మా పేటెంటెడ్ ఆయుర్వేదిక్ మన్ మోహిని హెయిర్ ఆయిల్ మీ వెంట్రుకలను శాశ్వతముగా ప్రకృతి సిద్ధమైన నల్లరంగు నిస్తుంది. ఆలోచనతో పనిచేసేవారి పాలిటి వరం.

ధర రు. 12/—
ఫుల్ కోర్సు రు. 31/—

JANATA AYURVED BHAWAN
(P) P.O. Lalbigha (Gaya)

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు; పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా. రండి.

డా॥ దేవర, ఫోన్ 551,
మార్కండేయ గుడి వద్ద, తెనాలి.

బ్రాంచి : 26. నార్త్ బోగ్‌రోడ్, మద్రాసు-17

ఇంటివాడి దగ్గర్నుంచే. ఎన్నో ఏళ్ళుగా జీర్ణించుకుపోయిన బానిసత్వం నన్ను లేపి నా కాళ్ళను డైనింగ్ టేబుల్ దగ్గరకు నడిపించింది. నాయర్ ఎనిమిదింటికల్లా అన్నీ సర్దేసి వెళ్ళిపోతాడు. వాడూ మనిషే. అవసరాలుంటాయి. నాలాకాదు.

ఎవరికి చెబుతున్నారో, ఎందుకు చెబుతున్నారో అర్థంకాని ఆయన పరిశోధనల ఫలితాన్ని. దానివల్ల మానవాళికి జరగబోయే మహోపకారాన్ని బలవంతాన మింగేసి చెయ్యి కడుక్కున్నాను. పెట్టవలసినవన్నీ ఫ్రిజ్‌లో పెట్టి వంటిల్లు సర్దుకొని వచ్చేప్పటికి రోజులాగే ఆయన గాఢ నిద్రలో ఉన్నారు."

పడుకొని కళ్లుమూసుకున్న ఇక్కణ్నుంచీ ప్రతి క్షణం నరకం నాకు. అణగదొక్కబడిన కోరికలు విజృంభించి. రక్తం అప్పటివరకూ వేసిన ఆనకట్టలను ఒక్కసారిగా గట్లు తెగ్గొట్టుకొని, ఉధృతంగా ప్రవహించి. నరాలు శరీరాన్ని ఉరితీస్తూ. చిత్రహింసచేస్తూ యవ్వనం విప్లవించి విచ్చుకత్తులతో ఒళ్ళంతా చీలుస్తూ. సృష్టి నన్ను శాసిస్తూ దహిస్తుంటే. తప్పించుకోవడానికి విఫల ప్రయత్నం చేస్తూ.... ఎంతకాలం నా సంగ్రామం?

ఆదుకోవలసిన, ఆదరించవలసిన వ్యక్తి అందుబాటులో ఉండే శవంతో సమానమైపోతే ఎవరితో చెప్పుకోను? నా మీద ధ్వజమెత్తిన ప్రకృతి శక్తుల్ని ఒంటి చేత్తో ఎంత కాలం ఎదుర్కోను? నిముషాల్ని గంటలుగా, గంటల్ని రోజులుగా ఎంత కాలం భరించను? నా మీద విలయతాండవం చేస్తున్న వీటన్నిటినీ వికృతిరూపం దాల్చనివ్వకుండా. వికటించకుండా నా మనసుతో నేను చేసే పోరాటాన్ని ఎవరు హర్షిస్తారు?

ఎన్నోయుగాల తర్వాత నిద్రపట్టి మర్నాడు మేల్కొని చూసేప్పటికి డాక్టర్ రావ్ యధాప్రకారం లాబొరెటరీలో.... లోకకళ్యాణాన్ని తిలకిస్తూ....

సిరిన్ స్టేషన్‌తోడు కూర్చోబెట్టుకొని బ్రేక్‌ఫాస్ట్ ముగించి తొమ్మిదిన్నరకు బయటికొస్తే మళ్ళీ భయంకరమైన సమస్య. నాలాటివాళ్ళకు కాలాన్ని మించిన శత్రువులేదు.

పెరగని గోళ్ళను చూసుకుంటూ పెరిగి వచ్చిన పరిసరాల్ని మననం చేసుకుంటూ కొన్నేళ్ళు వెనక్కెళ్ళి జీవిస్తూ పుట్టించినందుకు అమ్మానాన్నలతోపాటు దేవుణ్ణి కూడా తిట్టుకుంటూ (డాక్టర్ రావ్ మాత్రం దేవుణ్ణి తిట్టరు. ఎందుకంటే దేవుడి దగ్గర

## బొంబే బర్ఫీ

కావలసిన వస్తువులు :

శెనగపిండి 1 చిన్న గ్లాసు, బొంబాయి రవ్వ 1 చిన్నగ్లాసు, పంచదార 2 గ్లాసులు. కొబ్బరి కోరు కొంచెము, నెయ్యి 1 చిన్నగ్లాసు, జీడిపప్పులు 15, యాలకులు 5.

తయారుచేయు విధానం :-

కళాయిలో పంచదార పోసి 1 చిన్న గ్లాసు నీరు పోసి సన్నని సెగపై తీగపాకం తియ్యాలి. జీడిపప్పును, రవ్వను. పిండిని. కొబ్బరిని విడివిడిగా నెయ్యి వేసి వేయించి అన్నిటినీ ఆ పాకంలో వేసి బాగా కలపాలి. అడుగు అంటకుండా నెయ్యి పోసి సన్నని సెగమీద పెట్టి తిప్పుతూ వుండాలి. అంతా ముద్దగా అయినాక యాలకలు పొడిచేసి వేసి కలిపి. ఒక పళ్ళానికి కొద్దిగా నెయ్యిరాసి ఈ బర్ఫీను పళ్ళెంలో పోసి సర్ది కొద్దిగ చల్లారిన తరువాత మనకు కావలసిన రీతిలో ముక్కలు కోసుకోవలెను. ఇవి రుచిగా వుండడమేకాక విలువ వుంటాయి.

— ఎమ్. మహేశ్వరి

యెప్పుడవసరమైనా అగ్గిపెట్టె తీసుకో వచ్చట) విజ్ఞానాన్ని పెంచినందుకు యూనివర్శిటీని. స్నేహాన్ని. ఆనందాన్ని పంచినందుకు స్నేహితుల్నీ, అందమైన అనుభవాల్ని అందించినందుకు చచ్చిపోయిన రోజుల్నీ మూకుమ్మడిగా ద్వేషిస్తూ యెంత సేపు! ఎంత సేపని!

పదకొండున్నరకు నిద్రాదేవి దయతలిస్తే. ఇంకెవరున్నారు ఆవిడ తప్ప దయతల్చడానికి. కాసేపు సమస్యలకు దూరంగా పారిపోయి.

గోడ గడియారం రెండుసార్లు గుండె బాదుకుంది.

* * *

"ఇప్పుడు చెప్పండి. ఏం చూసుకుని బ్రతకమంటారు? ఏం ఆశించి బ్రతకమంటారు? వైవిధ్యంలేని, జీవితాలవల్ల పశుపక్ష్యాదుల్లో కూడా విపరీతమైన మానసిక సంక్షోభం తలెత్తుతుందని సైన్సు నిరూపించింది. ఆఫ్టరాల్ నేను మనిషిని. మనిషికి కావలసిన కనీసపు కోరికలు కూడా తీరనపుడు. వివాహ బంధం దాని

## బాదంపప్పు లేహ్యం

పదలం సీమబాదం పప్పును సేరు మంచినీళ్ళలో వేసి నానబెట్టి రుబ్బి చిక్కని పాలను తీసి వుంచుకొని మరొక పాత్రలో ఏబులం పటికబెల్లం బాగా చితుకగొట్టి పాకంనిచ్చి వంపు ఆవునేతిని కూడా బోసి బాదంపాలను కూడా వేసి రెండు గంటల వరకు పొంగు రాకుండా యి తడి గరిటెతో కలుపుతూ అందు సారపప్పు. జీడి పప్పు. యాలకులు, జాజికాయ, జాపత్రి,పంపమపువ్వు వీనిని దినుసు నకు 2 తులముల చొప్పున చూర్ణించిన చూర్ణమును కలిపి వంపు పట్టు తేనెను కూడా కలిపి లేహ్య పాకం రానిచ్చి జాగ్రత్తపరచుకొని పూటకు అరతులం చొప్పున సేవించిన మిగుల వీర్యవృద్ధిని కలిగించి శుక్లనష్టమును మాన్పుటయేగాక శరీర దారుఢ్యమును వృద్ధిచేయును.

—కె. శంకరరావు

అర్థాన్నే కోల్పోయినప్పుడు స్త్రీకి మిగిలేదేమిటి ? సంఘం గీచిన గీత దాటకూడదు నేను. ఎంతసేపూ నాలో నేనే కుమిలిపోవాలి. కనీసం బాధ విప్పి చెప్పుకోవడానికికూడా అవకాశం లేదు.

నిర్లక్ష్యంచేయబడ్డ భార్యలకంటే హింసించబడే భార్యలు అదృష్టవంతులు. సహనానికి హద్దులున్నాయి. సంవత్సరాలపాటు ఓపిక పట్టాను. ఇక నావల్లకాదు. నా సమస్యకు ఇంతకన్నా పరిష్కారం లేదు" ఆమె గొంతులో ఆ నిశ్చయం తాలూకు స్థిరత గాంభీర్యంగా ధ్వనించి అతన్ని కాసేపు మాట్లాడనివ్వలేదు.

వాళ్ళముందు సముద్రం రౌద్రంగా ఘోషిస్తోంది. తిమిరాన్ని తిని అశాంతిని కక్కుతున్న పెను తిమింగిలంలా. ప్రకృతంతా నల్లగా వికృతంగా ఉంది. ఉవ్వెత్తున చెలరేగే కెరటాలు నిమిషం కన్నా బ్రతకడం లేదు. రాళ్ళకేసి తలలు బద్దలు కొట్టుకొని ఆత్మహత్యచేసుకుంటున్నాయి.

గొంతు సవరించుకున్నాడతను.

"ఏది సమస్య కాదనీ, మీకు సమస్య ల్లేవనీ నేనటంలేదు. కానీ పరిష్కారం లేని సమస్యంటూ ఏదీలేదు. నా జీవితంలో మీకు జవాబు దొరకుతుందేమో చూడండి"

* * *

"పార్వతి నా జీవితంలో ప్రవేశించేవ్పటి వరకూ నేను జీవితమంటే ఏమిటో నిర్వచించుకోలేని అయోమయ స్థితిలో ఉండేవాడిని. నా ఆఫీసు గదీ. హోటలు. సినిమాలూ తప్ప అనుభవించ దగినవి ఈ లోకంలో ఇంకా వున్నాయా అని నాకు తెలియడం పార్వతి ద్వారానే. ఆమె అందాన్ని దేనితో పోల్చినా అది ఆమెను కించపరచడమే అవుతుంది. బాహ్యసౌందర్యానికి రెట్టింపు అంతఃసౌందర్యం వుందామెకు.

ఎన్నో యుగాల నా తపస్సుకు మెచ్చి ఓ దేవత ప్రత్యక్షమై ఏం కావాలో కోరుకోమంటే. ఏం అడగాలో, అసలు అడగాలో లేదో తెలీని సందిగ్ధంలో నేనుంటే ఆమె దయతలచి నాతో జీవితాన్ని పంచుకోవడానికి అంగీకరించి నా ఇంటికి వచ్చినట్లైంది పార్వతి రాక.

మేము అనుభవించింది ఆనందంకాదు. మేమున్నది ఇహలోకం కాదు. ఆమె సాంగత్యంలో సుఖం కాదు, అమరత్వం ఉంది·మా అనుభవాలు అనితర సాధ్యాలు. అనిర్వచనీయాలు. మేము గడిపినవి రోజులుకావు, క్షణాలు. అది జీవితంకాదు. ప్రణయ సామ్రాజ్యపు గట్టుతెంచుకుని ప్రవహించే ప్రేమ. మమతల ఝరీ ప్రవాహం. రెండు సంవత్సరాలపాటు నా బ్రతుకులో మాధుర్యాన్నితప్ప మరో పచెరగను నేను.

నాకు తల్లీ, చెల్లీ, పెళ్ళాం అన్నీ ఆ ఒక్క మూర్తే అభిమానాలకు అనురాగాలకు భాష్యం చెప్పిన ఒకే ఒక్క దేవత.

ఆ రోజు వుదయం నా ప్రమోషన్ వార్త చెవిన వేశాడు, మేనెజర్. మధ్యాహ్నం యింటి కొచ్చేప్పటికి అంతకన్నా శుభవార్త చెప్పింది పార్వతి. పొంగిపోయాను. మా బ్రతుకులో మేమనుభవించిన తియ్యదనం యింక కొన్నాళ్ళలో మా కళ్ళముందు చిందులు వెయ్యబోయే చిన్నారి సజీవ సంకేతం అవుతుందని మురిసిపోయాను. అంత ఆనందాన్ని భరించుకోలేనేమో ననిపించింది.

పార్వతి ఎప్పటి నుంచో అరకు వేలీ చూడాలంటోంది. మర్నాడు ఆదివారం. వెంటనే బయల్దేరితే మర్నాడు సాయంత్రం తిరిగి రావచ్చు అనుకున్నాను. నా ప్రపోజల్ విని పార్వతి ఎగిరి గంతేసి నన్ను కావిలించుకొని మొహమంతా ముద్దులతో ముంచెత్తి....

కావలసిన సరంజామాతో బయలుదేరాం మా కంపెనీ జీప్‌లో. కాశీపట్నం దగ్గర్నుంచీ మొదలు ప్రకృతి రమణీయత, అరకువేలీ కాదు సౌందర్యపు వడి. సృష్టికాలతల్లో కాలాన్ని విస్మరించి స్థలంలో బ్రతికాం.

"మీరు చూశారా? ప్రవహిస్తూ, వరి కామంలో చల్లారుతూ వడ్డ భూమి ముడతలు సౌందర్యపు అంచులై నిలిచిన మైదానం అరకులోయ. పుడమి కప్పుకున్న పచ్చటి శాలువాపై మరకల్లా అక్కడక్కడా మానవ సంస్కృతి చిహ్నాలు. లోయల్లో దిగటానికి వచ్చి వెనకాడి కొండలు పుచ్చుకు పేళ్ళాడి తొంగి చూసే మేఘాలు. సృష్టిలో నిబిడమైన హార్మోనీ నిశ్శబ్ద సంగీతమై ఏవో దార్శనిక లోకాలకి దారిచూపే దృశ్యాలు.

ప్రకృతి సౌందర్యాన్ని అనుభవించాలంటే ఏకాంతంలోనూ, ఇంటిమేట్ అయిన వ్యక్తులతోనే సాధ్యం. ఆఫీసు పటాలంతో అంతకు ముందోసారి నేను చూసిన అరకువేలీ ఉత్త మెరక వల్లాల సముదాయం. పార్వతితో కాదు.

మా కళ్ళముందు పచ్చగా పరచుకున్న అరకులోయ దూరం అయినకొద్దీ నీలమై నింగిలో కలిసిపోయింది. ఆ క్షణాల్లో

## కొత్త రచయిత్రులు



నేను పుట్టింది కరీంనగర్ జిల్లా. సిరిసిల్ల తాలూకాలోని కోరెం గ్రామం. మెట్టినది అదే తాలూకాలోని మారుపాక గ్రామం. బి.ఏ. పూర్తిచేసే లోపలే సంసార జీవితం ప్రారంభమయింది. నా భర్త. సిహెచ్. విద్యాసాగర్ రావుగారు కరీంనగర్ లో అడ్వకేటుగా ప్రాక్టీసు చేస్తున్నారు కాబట్టి ఇక్కడే నివాసం.

భారతీయ సంస్కృతీ పరంపర ఆధారంగా ఈ జాతి పునర్ నిర్మాణం కావాలని మావారు చేస్తున్న ప్రయత్నంలో భాగం పంచుకోవడమే నా ఏకైక ధ్యేయం.

—చెన్నమనేని వినోదాదేవి

ప్రకృతికీ. స్త్రీకీ సామ్యం తెలిసి నేను అరకు వేలీని పార్వతీతోనూ. పార్వతిని అరకు వేలీతోనూ పోల్చుకున్నాను. ఇద్దరం కలిసి నడిచాము. పరుగెత్తాము. ప్రతిబింబాల్లా కొండచరియల్లో అక్కడక్కడా పరుచుకున్న మబ్బుల నీడలు. వాటిని కప్పుకున్నాము. మేమలా తిరుగుతుండగానే కొండల వెనక్కి సూర్యుడు దిగి ఆ లోయపై మెల్లిగా చీకటి ముసుగు జారింది. అప్పటి వరకూ ప్రస్ఫుటమైన రూపురేఖలు అస్పష్టమవుతూ రంగులు కలిసిపోవటం. ఎత్తుపల్లా లేకమవటం చూశాం. నక్షత్రాలూ చూడటానికి వచ్చాయి. అంతకు ముందే ఉదయించే పూర్ణప్రకాశం సంతరించుకోకుండా అరకు వేలీ లోకి తొంగిచూడ్డానికి సిగ్గుపడ్డ చంద్రుడు మెల్లిగా కొండల వెనక నుంచి లేచి, అంత మంది తారలు తన చుట్టూ గుమికూడినా చాలనట్టు, నా భుజం మీద తలవాల్చి సోగకళ్ళను అరమూసి నేను చెప్పేది వింటున్న నా ప్రణయ సామ్రాజ్ఞిని ఒళ్ళంతా కళ్ళు చేసుకుని చూశాడు సిగ్గులేకుండా. అనుభవాలకు సార్థకత చిరస్మరణీయత రావాలంటే అలాంటి భూతల స్వర్గంలోనే.

తిరిగి తిరిగి తొమ్మిదిన్నరకు గెస్ట్ హౌస్‌కి వెడుతుండగా జీప్ జర్కులిచ్చి ఆగిపోయింది. కార్బొరేటర్లో నలకలు అడ్డంపడి అలా అప్పుడప్పుడు ఆగిపోవడం దాని కలవాటే. దాన్ని మార్చమని చెప్పాను డ్రైవర్‌తో. అదివరకే తిట్టుకుంటూ దిగాను.

"ఏమైంది డార్లింగ్" అంది తనూ నా పక్కనే నిలబడి.

"ఏంలేదు. నడిచెళ్ళిపోదాము. ఆ కనబడేదే గెస్ట్‌హౌస్. రేపు వచ్చి దీన్ని బాగు చేసుకుని తీసుకెళ్దాం" అన్నాను.

"ఓకే" అంది తను ఉత్సాహంగా.

ఆమె నడుంచుట్టూ చెయ్యివేసి ఆమెకి నా కోటు కప్పి ఆమెను నేను నడిపించిన ఆ అరమైలూ స్వర్గలోకానికి రహదారి అవుతుందనుకున్నాను.

గెస్ట్‌హౌస్ చేరుకుని గురకలు పెడుతున్న వాచ్‌మన్‌ను లేపాను. విసుక్కుంటూ లేచాడు.

"రూం ఏదైనా ఖాళీ ఉందా?" అడిగాను.

"లేవు సాబ్. ఉన్న రెండు రూములూ ఎవరో పోలీసాఫీసర్లు బుక్ చేసుకున్నారు. ఇప్పుడో. కాస్సేపట్లోనో రావచ్చు" అన్నాడు వాడు ఆవులిస్తూ.

ఇంతలో ఎదురుగా ఉన్న సూట్ తలుపు తెరుచుకుంది. ఓ నలభై ఏళ్ళ బట్టతలాయన బయటకి వచ్చాడు. చేతిలో గ్లాసులో సగం వరకూ ఉన్న విస్కీ. ఆ కళ్ళలోని తీక్షణత అతని అధికారాన్నీ. హోదానీ తెలియజేస్తోంది. మనిషి కొంచెం తూలుతున్నాడు.

"ఎవర్రా" మాటలు జారిపోతున్నాయి.

"విశాఖపట్నం నుంచి వచ్చారట సాబ్" హిందీలో జవాబిచ్చాడు. వాచ్‌మన్.

నన్ను నేను పరిచయం చేసుకుంటూ కరచాలనంకోసం చెయ్యి చాచాను. అతను దాన్ని అందుకోలేదు. పార్వతి వైపు చూస్తున్నాడు.

"పక్కగది తాళాలు తియ్యరా. పాపం, అర్ధరాత్రి యెక్కడికి వెళ్తారు" అన్నాడాయన.

"సర్కిల్ దొరగారు వస్తానన్నారు బాబూ."

"వస్తే నా గదిలో పడుకుంటాడులే. లేకపోతే డాక్టర్‌గారింటికి పంపిస్తాను. వెళ్ళండి" అన్నాడాయన మా వైపు తిరిగి అదే తీక్షణతతో.

థాంక్స్‌చెప్పి ఆ గదిలోకి ప్రవేశించాం. చలివేస్తోంది. ఫైర్‌ప్లేస్‌లో కట్టెలున్నాయి. జేబులోనుంచి అగ్గిపెట్టితీసి అక్కడ పక్కనేవున్న కిరోసిన్ కొంచెం కట్టెల మీదవేసి అంటించాను. పక్క రూంలో నుండి మాటలు వినవస్తున్నాయి.

"ఎవరో కొట్టుకొచ్చిన సరుకే సార్. లేకపోతే ఇంత రాత్రి...."

"మీరు ఊఁ అనండి. లాక్కొచ్చేస్తాం" ఇంకో గొంతు.

"ఆదివారాలు ఇక్కడి కొచ్చేవాళ్ళు ఇంటి ఆడోళ్ళతో ఎవడూ రాడు సార్."

ఆ మాటలు మమ్మల్ని ఉద్దేశించినవేనని అర్ధమౌతూనే వుంది. పార్వతి వైపు చూశాను. ఆమె కళ్ళలో చెప్పలేనంత బెదురు. ఆమె భుజం తట్టి. ఫర్వాలేదు కంగారుపడవద్దని చెప్పి తలుపు గడియ వేద్దామని గుమ్మం దగ్గరకు వచ్చాను. ఫెడీమని తన్నిన చప్పుడు. మరుక్షణంలో తలుపు నా మొహాన్ని బలంగా తాకింది. మరునిమిషంలో నా ఉనికి ఆవిరైపోయింది.

మళ్ళీ నేను కళ్ళు తెరిచేసరికి నా మెదడులో ప్రచండ ఘోషలు, గుండెల్లో సమ్మెట పోట్లు. వాచీ చూసుకున్నాను. అద్దం పగిలిపోయి పదింటి దగ్గర ఆగిపోయిందది. కుడి పక్క కణత దగ్గర, ముక్కులోంచీ రక్తం కారి గడ్డకట్టుకు పోయింది మొహం మీద. గదిలో పార్వతి లేదు. వుంటుందని నేనూ అనుకోలేదు.

ఏ నిముషంలోనైనా ఆగిపోవచ్చు ననిపించే గుండెను అరిచేతిలో పెట్టుకుని పక్కగది తలుపు తోశాను. కానీ నాది ఇనుపగుండె. రాతి గుండైతే కనీసం కరగనైనా కరిగేది. మనిషినైతే నేను చూసిన దృశ్యానికి నాకు ఆకస్మిక మరణం సంభవించాలి.

ఆమె పార్వతి కాదు. రాబందులు పీక్కుతిన్న శవం.

విరిగిన గాజులు....తన పుట్టిన రోజని నాలుగు రోజులనాడు నా చేత స్వయంగా తొడిగించుకున్న గాజులు .... నలిగి, వాడిపోయి గదంతా చిందర వందరగా వెదజల్లబడిన మల్లెపూలు....తనకెంతో ఇష్టమని వచ్చేప్పుడు నేను దారిలో పెద్ద చెండుకొని జడలో తురిమిన మల్లెపూలు....చెరిగిపోయిన బొట్టు....బయల్దేరేముందు సరిగ్గా వచ్చిందో లేదో చూడమని నా దగ్గరకు వస్తే "అద్దంలో చూసుకోలేవా" అని



చిరుకోపం నటిస్తూ నేను దిద్దిన బొట్టు చీలికలైపోయి, చిరిగిపోయిన చీర... ఏ చీర కట్టుకోను అని నన్నడిగితే శోభనం నాడూ, పెళ్ళిరోజూ తప్ప కట్టుకోని పాలమీగడలాంటి తెల్లని పట్టుచీర తీసి, తను కట్టుకుంటే నేను కుచ్చెళ్ళు సరిచేసి....

ఈ దేవతని రాక్షసుల చేతికి అప్పగించడానికి ఎన్ని అలంకరణలను చేశాను. ఎంత ఆర్భాటం చేశాను. ఎన్ని మైళ్ళు తీసుకొచ్చాను.... భగవాన్....

అనుభవాలకు హద్దులుండవని భ్రమపడి, కన్న బంగారు కలలన్నిటికీ శాశ్వతత్వం ఆపాదించుకుందామని ఆశపడి నా భాగస్వామినితో నేనుచేసిన ఈ యాత్ర నా జీవితానికి అంతిమయాత్ర అవుతుందనుకోలేదు. నా కోరికలకు చరమగీతం ఆలపిస్తుందనుకోలేదు.

పిడికెడు గుండెలో అనంతమైన ఆశల్ని నింపుకుని బయల్దేరితే చివరికి ఏమైంది? పిడికెడు బూడిద మిగిలింది. దేవతలు పిశాచాలమధ్య ఉండడానికి భయపడరు. కానీ మనుషులమధ్య ఉండడానికి భయపడతారు. అందుకే వెళ్ళిపోతున్నాను. ఆమె చితిమంటల్లోంచి శూన్యంలోనికి లీనమైపోతూ అందించిన అంతిమ సందేశాన్ని అందుకుని తిరిగి వచ్చేశాను."

ఆపి ఊపిరి తీసుకున్నాడతను కాసేపు.

"ఏం చెయ్యాలి నేనిప్పుడు. పగ తీర్చుకోనా? సంభవించే విషయమేనా? నా పార్వతి తిరిగి వస్తుందా? సాధ్యాసాధ్యాలను పక్కకు పెట్టినా. ద్వేషించడం నేర్చలేదు నాకా ప్రేమమయి. అసలు ద్వేషించడానికీ, ప్రేమించడానికీ నేను మిగల్లేదు. ఆమెతోపాటే ఆ క్షణంలోనే అనంతంలో లీనమైపోయాను. ఇప్పుడున్నది కేవలం నా జీవచ్ఛవం.

అమృతానికి అలవాటుపడిన వ్యక్తి మంచి నీళ్ళతో తృప్తిపడలేడు. అంత ఆనందం, అన్ని అనుభవాలు చవిచూసిన తర్వాత, అవన్నీ తనకు పంచియిచ్చిన వ్యక్తి దూరమైతే భరించి బ్రతకలేడు. ఆత్మహత్య చేసుకోవాలంటే మనిషి అత్యంత సాహసి అయినా కావాలి లేదా యెంతో పిరికివాడైనా అయివుండాలి. పూర్తిగా అపరిచితమైన అసలు వుందో లేదో తెలియని మరో లోకంలోకి అడుగు పెట్టటానికి అతనికి యెంతో ధైర్యం కావాలి. సాటి మనుషుల్ని చూస్తేనే గజ గజ వణికిపోయే పిరికితనమైనా వుండాలి.

"మీకు ధైర్యం వుంది. నేను చాలా పిరికివాణ్ణి. అందుకే ఇద్దరం ఆత్మహత్యకు తలపడ్డాం. ఇద్దరం ఒకేసారి అందుకు ప్రయత్నించడం విచిత్రం. మన ఈ పరిచయం లాగే."

"అయితే మీరు మరోసారి ఆలోచించండి. స్తబ్ధతలో నుంచి చైతన్యం పుడుతుంది. మీ జీవితం మీ చేతుల్లోనే వుంది. తప్పును ఎదుటివారి మీద రుద్దకుండా నిష్పాక్షికంగా ఆలోచించండి. బ్రతుకును దిద్దుకోవడానికి మీరేం చేశారు? చీకటిని చీకటని ఒప్పుకుని చిరుదీపం వెలిగించుకోవడానికైనా మీరు ప్రయత్నించలేదు."

"నా సంగతి వేరు. ధారావాహికంగా ప్రవహించిన నా జీవనస్రవంతి హఠాత్తుగా ఆకాశంలోకి ఎగిరిపోయింది. ఎన్ని ప్రయత్నాలు చేసినా మళ్ళీ నేను పూర్వపు చైతన్యాన్ని తెచ్చుకోలేను. కళ్ళు మిరుమిట్లు గొలిపేంత వెలుగులోనుంచి నేనొక్కసారిగా నిబిడాంధకారంలోకి విసిరేయబడ్డాను. ఎన్ని దీపాలు వెలిగించుకున్నా అవి నా జీవితంలో చీకటిని పారద్రోలలేవు. నా నిశ్చయానికి అర్థం వుంది.

## కట్నం కోరని కుర్రాళ్లు

### వర్ణాంతర వివాహానికి రెడీ

నేను బి. కామ్. ఆఖరి సంవత్సరం చదువుతున్నాను. టైపు మరియు షార్ట్ హేండు పాసయ్యాను.




బి. కామ్. పాసయిన తర్వాత కంపెనీ సెక్రటరీ కోర్సు చదివి కంపెనీ సెక్రటరీ అవాలని ఉంది. కట్నం తీసుకోవడమంటే నాకు యిష్టం ఉండదు. వర్ణాంతర వివాహం చేసుకోవాలని ఉంది. యువతులుకూడా ముందుకు రావాలి. విద్యావతియై, సంస్కారవతియై ఉంటే కులంతో సంబంధంలేకుండా కట్నం తీసుకోకుండా పెళ్ళిచేసుకుంటానని పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాను.

కె. రామమనోహరప్రసాద్
ఇంటి నెం. 13-2-1, బలగవీధి,
శ్రీకాకుళం- 532 001.

### ప్రేమ వివాహాలంటే...

నా పేరు వి. బి. రాజేంద్ర ప్రసాద్. ప్రస్తుతం ఏలూరు- సర్ సి. ఆర్. రెడ్డి కాలేజీలో B.A. Final year చదువుతున్నాను.



హాకీ ఆటలో సర్టిఫికెట్స్ సంపాదించాను. ఆంధ్రజ్యోతి, విజయ, జ్యోతి, అనామిక, జయశ్రీ, ఆంధ్రప్రదేశ్, విశ్వరచన, కదలి మొదలయిన పత్రికలలో నా కార్టూన్స్, జోక్సు ప్రచురింపబడినాయి.

ప్రేమ వివాహాలంటే నాకు యిష్టం లేదు. ఇలాంటివి కేవలం సినిమాలకే పరిమితం.

వర్ణాంతర వివాహాలంటే మాత్రం నాకు యిష్టమే. ఇది కులమత భేదాలను కొంతవరకు రూపుమాపుతుంది. దీనిని మన ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తోంది.

నా మట్టుకు నాకు వర్ణాంతర వివాహం చేసుకోవటం యిష్టమే. కట్నం తీసుకోవాలనే నిర్ణయం ఏ మాత్రం లేదు.

వి. బి. రాజేంద్రప్రసాద్,
న్యూలైన్, అశోకనగర్, ఏలూరు-2

### అమ్ముడు పోయినట్లే!

నా వయస్సు 18, ఎత్తు 5 అడుగుల 6 అంగుళాలు. కట్నం తీసుకొనే వాళ్ళపై నాకు సదభిప్రాయంలేదు. కట్నం కోరే వాళ్ళంటె - ఐ మీన్ కట్నం తీసుకొనే వాళ్ళంటె కట్నం ఇచ్చే అమ్మాయికి అమ్ముడు పోయినట్లే.




ప్రస్తుతం నేను పెళ్ళి ఆలోచనలో ఉన్నాను - కాని కట్నం తీసుకోను. నా అభిరుచులు, ఆశయాలు అర్థం చేసుకొని నాకు సహకరించే వ్యక్తి కావాలని కోరుకుంటున్నాను.

ఈ నవ సమాజంలో నేటి యువకులు మనస్థైర్యంతో కట్నం పద్ధతిని నిషేధించి యువతరానికి తోడ్పడగలరని ఆశిస్తున్నాను. కలంస్నేహం, బొమ్మలు వేయడం, పుస్తకాలు చదవడం, సినిమాలు చూడడం నా హాబీలు.

పి. ఆర్. శేఖర్,
C/O ఆంధ్రా హోటల్, కల్యాణిఖని,
-504 231 ఆదిలాబాద్ జిల్లా.

## మిమిక్రీ మిత్రులు



### శ్రీ మొగిలి నాగేశ్వరరావు

వీరు శ్రీకాకుళం జిల్లా నాగరాజు పల్లిలో జన్మించారు. జూనియర్ ఆడిటర్‌గా పనిచేస్తున్నారు.

శ్రీ నాగేశ్వరరావు మిమిక్రీ - వెంట్రిలాక్విజం కళల్లో చాలా కృషి చేసి అనేక మిమిక్రీ నైట్స్‌లో పాల్గొన్నారు.

తుపాను. రేడియో కార్యక్రమాలు వాతావరణం బాగులేనప్పుడు. రేడియోలో రెండు ప్రక్క ప్రక్క స్టేషన్లు వేవ్‌లెంగ్తు కలిసినప్పుడు వచ్చే విచిత్ర ప్రసారాలను యథాతథంగా అనుకరిస్తారు. వివిధ రకాల గుడ్డలను చింపితే వినవచ్చే శబ్దాన్ని. నోటితో అనుకరించడం వీరి ప్రత్యేకత. జానపదసినిమాల్లోని ఒకసన్నివేశాన్ని తీసుకొని అందలి వివిధ ధ్వనులు- ఉదా :-గుర్రపు డెక్కల చప్పుళ్ళు. హీరో రహస్య మందిరాన్ని మంత్ర శక్తి ద్వారా తెరవడం. కథానాయకిని బంధవిముక్తురాలను చేసి కథానాయకుడు తన గుర్రంమీద తీసుకొని వెళ్తుంటే పది పదిహేను గుర్రాలపై విలన్ వాళ్ళని వెంబడించడం. వీరొక వాక్చిత్రంగా ప్రదర్శించడం వీరిలో విశేషం. ఆంధ్రప్రదేశ్ మిమిక్రీ కళాకారుల సంఘానికి సంయుక్త కార్యదర్శి. జీవితమంతా 'మిమిక్రీ'కళాప్రదర్శనకే అంకితం చేశాను అంటారు.

*పరిచయకర్త :*

— నేరెళ్ళ లక్ష్మణరావు

మీది కేవలం ఆవేశంలో తీసుకున్న నిర్ణయం."

"వెళ్ళండి చావుకూ బ్రతుక్కూ మధ్య ఉన్న సరళరేఖను దాటడానికి మీకున్న ఎన్న సమస్యలు పనికిరావు. వెళ్ళి మీ బ్రతుకును సరిదిద్దుకోండి. ఎంతో భవిష్యత్తు మిమ్మల్ని ఆహ్వానిస్తోంది. నా గతం వర్తమానాన్ని. భవిష్యత్తునీ కూడా మింగేసింది" లేచాడతను.

ఆమె కూడా లేచి నిలబడింది.

ఒకరి కభిముఖంగా ఒకరు లోకం అంచున నిలబడ్డారు కాసేపు. అనూహ్యమైన నూతన సందేశాన్నందుకుని. రేపు మీద ఆశ నిలుపుకొని ప్రపంచంవైపు కామె. అడుగువేసి కనుమరుగయ్యాక. అనుభవించిన గత స్మృతుల బంగారు ఛాయల్ని మర్చిపోలేక. వర్తమానంతో రాజీపడలేక. భవిష్యత్తును తల్చుకోలేక సముద్రం కేసి అతను.

* * *

చీకటి కాటుతిన్న సముద్రపు అంచులు తెల్లగా బురుగు కక్కుతున్నాయి అతని కాళ్ళ ముందు. పిరికితనమే ధైర్యమై అతన్ని మృత్యువు కేసి నడిపిస్తే అడుగులు ముందుకు పడుతున్నాయి స్థిరంగా.

హఠాత్తుగా అతని భుజాలమీద ఏదో ఆనినట్లయింది. తల వెనక్కి తిప్పి చూశాడు. భుజంపై బరువు భారమై బలంగా తిప్పుకుంటే తనూ వెనుతిరిగాడు.

"ఆగండి" అంటూ యెవరో ఆగంతకుడు అతనిచెయ్యి పట్టుకొని వడ్డుకేసి నడిపిస్తూ అన్నాడు. "మీరు మాట్లాడుకున్న దంతా విన్నాను. ఆ రాయికి అటువైపు కూర్చున్న నన్ను మీరు గమనించలేదు. ఆమెని ఆత్మహత్యనుంచి విరమింపజేసినందుకు మిమ్మల్ని కంగ్రాచ్యులేట్ చేస్తున్నాను."

కాసదూరం నడిచారు.

"కూర్చోండి."

ఆగంతకుడితో పాటు అతనూ కూర్చున్నాడు.

"ఆలోచించండి. మీ పార్వతి. మీయీ జీవితాన్ని యిలా అంతం చేసుకోవటాన్ని హర్షిస్తుందా? ఒకవేళ మీరే యేదైనా అన్యాయానికి బలైతే పార్వతి యెలా వుండాలని కోరుకుంటారు? చచ్చిపోవాలనుకుంటారా?"

అతనేమీ మాట్లాడలేదు.

"ఆ అమ్మాయి ఆత్మహత్యకే ఎందుకు తలపడింది? వివాహ బంధాన్నుంచి బయట పడవచ్చుగదా ? అలాంటి ప్రయత్నం ఎందుకు చేయలేకపోయింది?ఏమేమి అడ్డు పడ్డాయి?"

అతను మౌనాన్ని వీడలేదు.

"ప్రేమ. లైంగిక తృప్తి జీవితాల్లో చాలా అవసరం. అయితే జీవన పరిధి చాలా విస్తృతమైనదన్న విషయాన్ని విస్మరించి మీరిద్దరూ జీవితాన్ని స్త్రీ పురుష సంబంధాలకే పరిమితం చేసుకున్నారు. ఆమె సమస్యకన్నా మీ సమస్య జటిలమైనది. నిజమే. ప్రయత్నించి జీవితాన్ని బాగుచేసుకోమని ఆమె మార్గాన్ని మరల్చి మీరు చేస్తున్నదేమిటి?

ప్రభుత్వోద్యోగుల్లా. పెద్ద మనుషుల్లా మీకు అరకులో తటస్థపడ్డ ఆ వ్యక్తుల విలువలేమిటి? అలాంటివారు దొరలుగా చలామణి కాగలుగుతున్న సమాజపు విలువ లేమిటి? మీరు చట్టబద్ధంగా వాళ్ళమీద ఏదైనా చర్య తీసుకోవడానికి ఎందుకు వెనకాడారు? వీటన్నిటికీ మీరు సమాధానం అన్వేషించండి. జీవితాల్ని పరిశీలించండి. భార్యని చంపే భర్తలు. భర్తల్ని చంపే భార్యలు. పిల్లలకి విషంపెట్టే తల్లులు పూట తిండి కోసం. పావలా కోసం హత్యలు....పోలీసు స్టేషన్లలో.. క్లాసు రూముల్లో మానభంగాలు.... ....ఎన్ని? ఎన్నని? వీటన్నిటినీ తరచండి.

మీరు బాగా చదువుకున్నవారనుకుంటాను. మీ ఆర్థికస్థితి కూడా హీనమేమీ కాదు. మీకు జరిగిన అన్యాయానికి ఆత్మహత్యకు తలపడితే: అజ్ఞానం. అమాయకత్వం.లేమితో కలసివుండే నిస్సహాయత. ఇవన్నీ మూర్తీభవించిన వ్యక్తులకి జరుగుతూన్న అన్యాయాలకు వారేం చేయాలి? మూకుమ్మడిగా ఆత్మహత్యలు చేసుకోవాలంటారా? మీరు వెనక్కి తిరగండి. జీవితాన్ని పరిశీలించండి. పరిష్కారాలు అన్వేషించండి. చావే పరిష్కారమైతే చావండి."

ఆగంతకుడు సిగరెట్ ఆర్పి లేచాడు.

తన మాటల్ని అతనెలా తీసుకున్నదీ తెలుసుకోవాలనుకుంటున్నట్టు వంగి చూస్తూ కరచాలనం కోసం చేయిచాపాడు. అతను లేచి చెయ్యి ఇస్తూ ఏదో గొణిగాడు.

చేతులు కలిపిన అతనిలో ఏదో సంచలనం. ఆగంతకుడు వెళ్ళిన కాసేపటికి అతను తిరుగుముఖం పట్టాడు.

తననుంచి వడ్డుచేరిన ప్రాణులు మానవులై. తామే నిర్మించుకున్న సమాజంలో వడ్డునపడ్డ చేపల్లా కొట్టుకోవటాన్ని నిరసిస్తున్నట్లుగా సముద్రం ఘోషిస్తూనే వుంది.